RNI-TELTEL/2017/72695

30 జనవరి 2023

శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :329

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బండి సంజయ్

కొండగట్టు ఆలయ అభివృద్ధికి 100 కోట్లు ఇస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రశ్నించారు. కొండగట్టు అంజనేయ స్వామిని ఆయన దర్శించుకున్నారు. కేసీఆర్ పాలనలో దేవాలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. వేములవాడ, ధర్మపురి ఆలయాలకు నిధులు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. పంజాబ్ రైతులకు ఇచ్చిన చెక్కులు ఎలాగైతే బౌన్స్ అయ్యాయో అలాగే ఆలయాలకు ఇస్తానన్న నిధులు కూడా నీటిమూటలయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో మోడీ రాజ్యం వచ్చిన తర్వాత ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ పాలన రజాకర్లను గుర్తు చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్?ది నోరు కాదు తాటి మట్ట అని విమర్శించారు. ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే కేసీఆర్?కు ఇచ్చిన హామీలు గుర్తుకొస్తాయని బండి సంజయ్ అన్నారు. మూరు?నికి అధికారమిస్తే రాష్ట్రం ఇంకేమి అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బస్ స్టాండ్ దగ్గర బండి సంజయ్ బీజేపీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీలో చేరారు.

అండర్-19 ఉమెన్స్ వరల్డ్ కప్ విజేత భారత్

- దక్షిణాఫ్రికాలో ఐసీసీ టీ20 వరల్డ్ కప్
- ఫైనల్లో భారత్, ఇంగ్లండ్ ఢీ
- 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించిన భారత్
- ఇంగ్లండ్ 17.1 ఓవర్లలో 68 ఆలౌట్
- 14 ఓవర్లలో 3 వికెట్లకు 69 పరుగులు చేసిన భారత్
- రాణించిన తెలుగమ్మాయి త్రిష

వివరాలు 2లో..

తెలంగాణలో ఆరోగ్య విప్లవం

- చరిత్ర సృష్టించిన 2022
- వైద్యరంగంలో విప్లవాత్మక కార్యక్రమాలు.. అనేక అవార్డులు
- రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.11,440 కోట్ల బడ్జెట్
- తలసరి వైద్యబడ్జెట్ కేటాయింపుల్లో మొదటిస్థానం మనదే
- నీతిఆయోగ్ ఆరోగ్య సూచీలోనూ రాష్ట్రానిదే అగ్రస్థానం
- 8 మెడికల్ కళాశాలల ప్రారంభంతో కొత్త చరిత్ర
- దేశానికే మార్గదర్శకంగా టీమ్ బేస్డ్ ఇన్సెంటివ్ ప్రోగ్రాం
- డైట్, శానిటేషన్ ఏజెన్సీల్లో 16 శాతం ఎస్సీ,ఎస్టీలకు
- మానవతా కోణంలో రోగి సహాయకులకు రూ.5కే భోజనం
- 3 సూపర్ స్పెషాలిటీ దవాఖానలకు శంకుస్థాపన
- వైద్యారోగ్యశాఖ వార్షిక నివేదిక-2022లో వెల్లడి

వివరాలు 2లో..

పిలుపొచ్చింది కానీ.. వెళ్లను

హైదరాబాద్‌లో కేసీఆర్ సభకు తేజస్వి, లలన్ వెళ్తారు: నితీశ్

తెలంగాణ సెక్రటేరియట్ ప్రారంభం, సభకు బిహార్ నేతలు!

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో వచ్చే నెలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమాలకు కేసీఆర్ తనను ఆహ్వానించారని, కానీ తాను వెళ్లడం లేదని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వెల్లడించారు. కేసీఆర్ కోరిక మేరకు బిహార్ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, జేడీయూ అధ్యక్షుడు రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్‌ను తనకు బదులుగా హైదరాబాద్ వెళ్లమని చెప్పానని ఆదివారం విలేకరులతో అన్నారు. తెలంగాణ నూతన

వివరాలు 2లో..

ఏఎస్సై కాల్పుల్లో గాయపడిన ఒడిశా మంత్రి కన్నుమూత

- ఒడిశాలో మంత్రిపై కాల్పులు జరిపిన పోలీసు అధికారి
- చికిత్స పొందుతూ మృతి చెందిన మంత్రి నబకిశోర్ దాస్
- ఛాతీలో రెండు బుల్లెట్ గాయాలు
- అపోలో ఆసుపత్రి వైద్యుల శ్రమ నిష్ఫలం

వివరాలు 2లో..

మధ్యతరగతి ప్రజల దగ్గరికెళ్లండి

వారికోసం తెచ్చిన పథకాలు తెలియజేయండి

కేంద్ర మంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం

పార్లమెంటు సమావేశాల ముందు కీలక భేటీ

హైదరాబాద్(శుభ తెలంగాణ): మధ్యతరగతి ప్రజల వద్దకు వెళ్లి, వారికి లబ్ధి చేకూర్చే పథకాల గురించి తెలియజేయాలని కేంద్ర మంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు ముందు ఆదివారం కేంద్ర మంత్రులతో మోదీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు పేదలు, అణగారిన వర్గాలకు లబ్ధి చేకూరుస్తున్నప్పటికీ, మధ్యతరగతి ప్రజల కోసమూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని మోదీ ఈ సమావేశంలో వివరించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఆయా పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన పత్రాలనూ మంత్రులకు ఈ సమావేశంలో అందజేశారు. గత ఎనిమిదేళ్లలో సామాజికంగా,

వివరాలు 2లో..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో దేశానికి పెనునష్టం వాటిల్లుతున్నదని భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం వైఖరిని ఎండగట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఎంపీలకు సూచించారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ.. ప్రజలను పీడిస్తున్నదని దుయ్యబట్టారు. ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడిచి, తెలంగాణ ప్రగతికి మోకాలడ్డుతున్నదని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు జరిగినన్ని రోజులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, రాష్ట్రంతోపాటు దేశంలోని ప్రజా సమస్యలపై పోరాడాలని సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

లాభం ప్రైవేటుకు..నష్టం దేశానికి

- ఫెడరల్ స్ఫూర్తికి మోదీ తూట్లు
- తెలంగాణ ప్రగతికి మోకాలడ్డు
- మోదీ సర్కారు అప్రజాస్వామిక చర్యలు.. జాతికి కేంద్రం వివరణ ఇవ్వాలి
- ప్రమాదకర ఆర్థిక విధానాలతో ప్రజలకు పెనునష్టం
- గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న కేంద్రం
- కార్పొరేట్ శక్తుల కోసం ప్రభుత్వరంగ సంస్థల బలి
- మండుతున్న ధరలతో సామాన్యుడు విలవిల
- విభజన హామీలకు పరిష్కారం ఎప్పుడు?
- కేంద్రం తప్పుడు విధానాలను దేశం దృష్టికి తెండి
- బీఆర్ఎస్ ఎంపీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్బోధ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని పార్లమెంటులో ఎండగట్టండి

హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న దురదృష్టకర విధానాలతో దేశంలో పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతున్నా యని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలను పార్లమెంటరీ బడ్జెట్ సమావేశాల్లో ఎండగట్టాలని పార్టీ ఎంపీలకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సూచించారు. బీజేపీ సర్కారు విధానాలు ప్రైవేటు సంస్థలకు లాభం చేకూరుస్తూ దేశానికి నష్టం కలిగిస్తున్నాయని దుయ్యబట్టారు. పార్లమెం టు సమావేశాలు జరిగినన్ని రోజులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, రాష్ట్రంతోపా టు దేశంలోని ప్రజా సమస్యలపై పోరాడాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం తప్పులను దేశం దృష్టికి తీసుకురావాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీతో కలిసివచ్చే పార్టీలను కలుపుకొని కేంద్రాన్ని ఉభయ సభల్లో నిలదీయాలని కోరారు. ఆదివారం ప్రగతి భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. దాదాపు నాలుగు గంటలకు పైగా సాగిన సమావేశం పార్లమెంటు

వివరాలు 2లో..

మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ మృతి

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విశాఖపట్నంలోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఉదయం తుదిశ్వాస విడిచారు. వట్టి వసంత్‌కుమార్ స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా పూండ్ల. మొదటి

వివరాలు 2లో..

కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

- ప్రపంచ పర్యావరణ, జల వనరుల సమావేశాలకు రావాలని పిలుపు
- తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, విధానాలను వివరించనున్న కేటీఆర్
- మే 21 నుంచి 25 వరకు అమెరికాలోని హెండర్సన్‌లో సమావేశాలు

వివరాలు 2లో..

గవర్నర్‌పై కోర్టుకు?

- రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు అనుమతి తెలపని గవర్నర్?
- నేడు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేయనున్న ప్రభుత్వం
- అనుమతించేలా గవర్నర్‌కు ఆదేశాలివ్వాలని కోరనున్న సర్కారు
- వాదించనున్న సుప్రీంకోర్టు న్యాయవాది దవే
- ఫిబ్రవరి 3న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సర్కారు
- అనుమతికి ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ
- గవర్నర్ ప్రసంగం ఉందా? అంటూ తిరుగు టపా
- స్పందించని సర్కారు.. అనుమతివ్వని తమిళిసై
- నిరుడు గవర్నర్ ప్రసంగం లేకున్నా ఆమోదం

వివరాలు 2లో..

'మన ఊరు-మన బడి' 1న ప్రారంభం

మొదటి విడత 1,200 స్కూళ్లల్లో పనులు పూర్తి

పండుగ వాతావరణంలో ప్రారంభ వేడుక

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

నేడు కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి సమీక్ష

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు- మన బడి','మన బస్తీ-మన బడి' కార్యక్రమంలో భాగంగా పనులు పూర్తయిన పాఠశాలలను ఫిబ్రవరి 1న ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గనిర్దేశం మేరకు మొదటి విడతలో పనులు పూర్తయిన బడులను 30వ తేదీ బడులు

వివరాలు 2లో..

కాంగ్రెస్‌కు కొత్త పునాది!

- ముగిసిన రాహుల్ భారత్ జోడో యాత్ర
- పార్టీకి ఉనికి కల్పించారంటున్న నేతలు..
- సార్వత్రిక ఎన్నికలకు ప్రయాణం ప్రారంభం
- కర్ణాటకలో సత్తా చాటుకునేందుకు అవకాశం..
- రాహుల్ అన్ని పక్షాల్నీ ఆకట్టుకోలేదన్న విమర్శ
- కొన్ని పార్టీలు దూరంగా ఉండడమే నిదర్శనం..
- 12 పార్టీలతోనే నేడు యాత్ర ముగింపు సభ

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): భారత జాతిని ఏకం చేసే లక్ష్యంతో చేపట్టి, దేశవ్యాప్తంగా ప్రజల దృష్టిని ఆకర్షించిన కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ 'భారత్ జోడో యాత్ర' ముగిసింది. సోమవారం శ్రీనగర్‌లో పలు ప్రతిపక్ష పార్టీల నేతలతో కలిసి ప్రసంగించడం ద్వారా ఈ యాత్రకు రాహుల్ ముగింపు పలకనున్నారు. కాగా, ఈ యాత్ర ఇచ్చిన ఉత్సాహంతో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన ఉధృతంగా పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అయితే రాహుల్ యాత్ర మాత్రమే ముగిసిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా తలపడే ప్రయాణం మాత్రం ఇప్పుడే ప్రారంభమైందని మరికొందరు నేతలు చెబుతున్నారు. కాగా, సోమవారం నిర్వహించే ముగింపు సభకు దేశంలోని 21 ప్రతిపక్ష పార్టీల నేతలను ఆహ్వానించగా.. వీటిలో 12 పార్టీల నేతలు హాజరయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. డీఎంకే, ఎన్సీపీ, ఆర్జేడీ, జేడీయూ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), సీపీఎం, సీపీఐ, వీసీకే, కేరళ కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, జేఎంఎం పార్టీల నేతలు సభకు హాజరవుతారని పేర్కొన్నాయి. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, తెలుగు దేశం పార్టీ ప్రతినిధులను కూడా ఆహ్వానించినప్పటికీ.. వారు హాజరు కావడం లేదని

'ఎస్సై, కానిస్టేబుల్'కు 7 మార్కులు అదనం

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- నేడు అర్హుల జాబితా
- పార్ట్ 2 దరఖాస్తుకు ఫిబ్రవరి 5 వరకు చాన్స్
- 15 నుంచి ఫిజికల్ ఈవెంట్స్

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో బహుళ జవాబులున్న 7 ప్రశ్నలకు మార్కులు కలుపాలని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) నిర్ణయించింది. తాజాగా కలిపిన మార్కులతో కూడిన

లాభం ప్రైవేటుకు..నష్టం దేశానికి

- మొదటి పేజీ తరువాయి

సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కేంద్రం అనుసరిస్తున్న నిర్లక్ష్యపూరిత, ప్రమాదకర విధానాల వల్ల దేశ భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతున్నదని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.

దేశ సమగ్రతను దెబ్బతీస్తున్న బీజేపీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశ సమగ్రతకు, అభివృద్ధికి ఆటంకాలుగా మారాయని సీఎం కేసీఆర్ అన్నారు. 'దేశ ప్రజలు తమ కష్టార్జితంతో కూడబెట్టుకొంటున్న సంపదంతా అప్పనంగా తమ కార్పొరేట్ స్నేహితులకు కట్టబెడుతున్నారు. తమకు అనుకూల కార్పొరేట్ శక్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రేమ కురిపిస్తూ, లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేస్తున్నది. ఎల్ఐసీ వంటి ప్రభుత్వరంగ సంస్థల్లో అదానీ వంటి బడా వ్యాపారవేత్తలకు వాటాలను అప్పనంగా కట్టబెడుతున్నది. వారి కంపెనీల దొల్లతనం బైటపడుతూ వారి షేర్ల విలువ హఠాత్తుగా పడిపోతూ లక్షల కోట్ల రూపాయలు ఒక రోజులోనే నష్టపోతున్న వాస్తవాన్ని దేశం గమనిస్తున్నది.

వారి లాభాలు సంపదంతా నీటిబుడగలేనని స్పష్టమవుతున్నది. లాభాలను ప్రైవేట్ పరం చేస్తూ, నష్టాలను దేశ ప్రజల మీద రుద్దుతున్నది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ప్రమాదకర ఆర్థిక విధానాల మీద పార్లమెంటు ఉభయ సభల్లో గొంతెత్తాలి. దేశ ప్రజల ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ ఎంపీలు తీవ్రంగా ఖండించాలి. కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రాష్ట్రాలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నది. దీనిపైనా పార్లమెంటులో నిలదీయాలి' అని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు.

కలిసి వచ్చే అందరితో పనిచేద్దాం

దేశ భవిష్యత్తు కోసం, ప్రజాసమస్యలపై పోరాటం లో కలిసివచ్చే ప్రతిఒక పార్టీని కలుపుకుపోవాలని బీఆర్ఎస్ ఎంపీలకు సీఎం కేసీఆర్ సూచించారు. 'పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నయి. సామాన్యుడి బతుకు రోజు రోజుకూ భారమైపోతున్నా కేంద్రానికి ఏమాత్రం పట్టింపులేదు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు అనుభవిస్తున్న బాధలను, కష్టాలను పార్లమెంటు ఉభయ సభల ద్వారా దేశ ప్రజల దృష్టికి తీసుకపోవాలి. రోజురోజుకూ దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నది. యువతను ఏమాత్రం పట్టించుకోకుండా, వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కేంద్రం తీరని నష్టం చేస్తున్నది. ఈ అంశంపై మనం గట్టిగా గొంతు వినిపించాలి.

తెలంగాణకు రావాల్సిన విభజన హామీలపై కేంద్రం ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నది. దీనిపై కూడా పోరాడాలి. తెలంగాణకు రావాల్సిన అనేక హకులను రాబట్టే దిశగా పార్లమెంటులో గొంతెత్తాలని' సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కే కేశవరావు (రాజ్యసభ), నామా నాగేశ్వర్‌రావు (లోక్‌సభ), ఎంపీలు సంతోష్‌కుమార్, కేఆర్ సురేశ్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, దీవకొండ దామోదర్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాలోత్ కవితా నాయక్, పసునూరి దయాకర్, బోర్లకుంట వెంకటేశ్, పోతుగంటి రాములు పాల్గొన్నారు.

గవర్నర్ల వ్యవస్థపై గళమెత్తాలె

ప్రగతిపథంలో నడుస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రానికి ఆర్థికంగా ఆటంకాలు సృష్టిస్తూ ప్రగతిని అనేక రకాలుగా అడ్డుకోవడానికి కారణమేందో జాతికి చెప్పాలని కేంద్రాన్ని నిలదీయాలని సీఎం కేసీఆర్ అన్నారు. 'గవర్నర్ల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నది. రాష్ట్రాలను నిర్వీర్యపరిచే దిశగా గవర్నర్లను కేంద్రం తమ చెప్పుచేతుల్లో పెట్టుకోవడం అప్రజాస్వామికం. రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తిస్తూ కేంద్ర, రాష్ట్రాల నడుమ సంధాన కర్తలుగా ఉండాల్సిన గవర్నర్లను తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకొంటున్న దుర్మార్గ విధానాలను బీఆర్ఎస్ ఎంపీలుగా మీరు ఉభయ సభల్లో తీవ్రంగా వ్యతిరేకించాలి. రాష్ట్ర క్యాబినెట్ సహా, అత్యున్నత సభలైన శాసన సభ, శాసన మండలి తీసుకొన్న నిర్ణయాలను సైతం ఉద్దేశపూర్వకంగా గవర్నర్లు బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ప్రభావితం చేయాలని, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న గవర్నర్ల విధానాలను, కేంద్రం వైఖరిని పార్లమెంటు సాక్షిగా ఎండగట్టాలి' అని సూచించారు.

నేడు అఖిలపక్ష భేటీ

రేపటి నుంచి పార్లమెంట్ సమావేశాలు

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

మంగళవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సోమవారం అఖిలపక్ష భేటీ నిర్వహించనున్నది. దేశంలో నెలకొన్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుదల, అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ రిసెర్చ్ నివేదిక తదితర అంశాలపై చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే అవకాశం ఉన్నది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరుగనున్నాయి.

ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి దశ జరుగుతుంది. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో బడ్జెట్ సెషన్ ప్రారంభమవుతుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం(ఫిబ్రవరి 1న) 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే పూర్తిస్థాయి బడ్జెట్ కానున్నది.

'ఎస్సై, కానిస్టేబుల్'కు 7 మార్కులు అదనం

- మొదటి పేజీ తరువాయి

అభ్యర్థుల జాబితాను ఈ నెల 30న అధికారిక వెబ్‌సైట్ %షషష్.ంశ్రీజూతీఏ.అఅ% లో పొందుపరుస్తామని బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల కోసం ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షతోపాటు దేహదారుఢ్య పరీక్షలు పూర్తయ్యాయి. అయితే ప్రిలిమినరీలో కొన్ని ప్రశ్నలకు ఇచ్చిన ఆప్షన్లలో ఒకటి కంటే ఎకువ సరైన సమాధానాలు ఉన్నాయి. బోర్డు తాము నిర్ధారించిన జవాబులకు మారులు వేసి తుది ఫలితాలు వెల్లడించింది. దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. అభ్యర్థుల పిటిషన్లను పరిశీలించిన హైకోర్టు బహుళ జవాబులున్న ప్రశ్నలకు అదనపు మారులు ఇవ్వాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పింది. హైకోర్టు తీర్పును అమలు చేయడం ద్వారా మరికొందరు అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు ఎంపిక కానున్నారు.

ఫిబ్రవరి 1 నుంచి పార్ట్-2 దరఖాస్తులు

హైకోర్టు ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 5వ తేదీ రాత్రి 10 గంటల వరకు పార్ట్-2కు దరఖాస్తు చేసుకోవాలని బోర్డు చైర్మన్ తెలిపారు. ఇందుకోసం ప్రిలిమినరీ హాల్‌టికెట్ నంబర్లతోనే లాగిన్ అయ్యే అవకాశం కల్పించారు. పార్ట్-2కు దరఖాస్తు చేసుకొన్న వారికి ఫిబ్రవరి 15 నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ప్రిలిమినరీలో ఉత్తీర్ణులై ఇప్పటికే దేహదారుఢ్య పరీక్ష పూర్తి చేసి తుది పరీక్షకు ఎంపికైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదు. మరిన్ని వివరాలకు support@ tslprb.inకి మెయిల్ లేదా 9393711110, 93910 05006 నంబర్లను సంప్రదించాలి.

గవర్నర్‌పై కోర్టుకు?

హైదరాబాద్, : రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు, ప్రభుత్వానికి మధ్య దూరం మరింత పెరిగింది. ఈసారి గవర్నర్ చర్యలపై ప్రభుత్వం ఏకంగా హైకోర్టును ఆశ్రయిస్తోంది. రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ నుంచి అనుమతి రాకపోవడమే సర్కారు నిర్ణయానికి కారణమైంది. రాష్ట్ర శాసనసభ సమావేశాలు మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 3న బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉన్నందున.. అనుమతి కోరుతూ ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ పంపింది. అయితే గవర్నర్ తమిళిసై మాత్రం ఇప్పటికీ అనుమతి తెలపలేదు. పైగా గవర్నర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఒక రిటర్న్ కమ్యూనికేషన్ వెళ్లింది. బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని, అందుకు సంబంధించిన కాపీ తమకు పంపారా? లేదా? అని గవర్నర్ కార్యాలయం సర్కారును కోరింది.

దీనిపై ప్రభుత్వం స్పందించలేదు. దాంతో గవర్నర్ కూడా అనుమతి విషయంలో నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు ఫిబ్రవరి 3 సమీపిస్తుండటంతో సర్కారు ఉక్కిరిబిక్కిరి అవుతోంది. చివరికి న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయనుంది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవేను అందుకోసం రంగంలోకి దించింది. ప్రజాపద్దును శాసనసభలో ప్రవేశపెట్టేందుకు తక్షణమే అనుమతించేలా గవర్నర్‌కు ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరనుంది. ఈ పిటిషన్ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ తుకారాంజీ నేతృత్వంలోని మొదటి కోర్టుకు వచ్చే అవకాశం ఉంది. కాగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 202 ప్రకారం బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ ఆమోదం తెలపాల్సివుంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

బడ్జెట్ రణరంగం...

ఈ నెల 21నే ప్రభుత్వం రాజ్‌భవన్‌కు లేఖ పంపినా గవర్నర్ ఆమోదం తెలకపోవడంపై ప్రభుత్వ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఇది రాజ్యాంగపరమైన విధి అని, గవర్నర్ ప్రసంగం ఉంటుందా? ఉండదా? అనేది అత్యవసరం కాదని అంటున్నాయి. ఈ రెండూ పరస్పరం విరుద్ధమైన అంశాలని, ఒకదానితో మరొకటి పోల్చడం సరికాదని వాదిస్తున్నాయి. రాజ్యాంగంలో ఎక్కడా గవర్నర్ ప్రసంగించాలన్న విషయం లేదని పేర్కొంటున్నాయి. ఆర్టికల్ 202 ప్రకారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు గవర్నర్ కచ్చితంగా ఆమోదం తెలపాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నాయి. ఆమోదం తెలపకపోవడమనేది రాజ్యాంగాన్ని కించపరచడం, రాజ్యాంగం నిర్దేశించిన ప్రక్రియకు ఆటంకం కలిగించడమే అవుతుందని ఆ వర్గాలు అంటున్నాయి. గవర్నర్ వ్యవహారశైలి వల్ల రాజ్యాంగపరమైన సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నాయి. ఇతరత్రా విషయాల్లో గవర్నర్ తన విచక్షణను ప్రదర్శించవచ్చని, కానీ.. బడ్జెట్ ఆమోదం లాంటి విషయంలో మాత్రం గవర్నర్ విచక్షణ ప్రదర్శించే అవకాశం లేదని అంటున్నాయి. కాగా, ప్రభుత్వం గతేడాది బడ్జెట్ సందర్భంగా కూడా గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రవేశపెట్టింది.

ఏఎస్సై కాల్పుల్లో గాయపడిన ఒడిశా మంత్రి కన్నుమూత

హైదరాబాద్ : ఒడిశా ఆరోగ్య శాఖ మంత్రి నబకిశోర్ దాస్ పై ఓ పోలీసు కాల్పులు జరపడం సంచలనం సృష్టించింది. గోపాలచంద్ర దాస్ అనే ఏఎస్సై జరిపిన కాల్పుల్లో మంత్రి తీవ్రంగా గాయపడ్డారు. ఆయను ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం దక్కలేదు. ఛాతీలో రెండు బుల్లెట్లు ఉండడంతో చికిత్స కష్టమైంది. పరిస్థితి విషమించడంతో మంత్రి నబకిశోర్ దాస్ కొద్దిసేపటి కిందట తుదిశ్వాస విడిచారు. ఝూర్సుగూడ జిల్లా బ్రిజ్ రాజ్ నగర్ లో ఈ ఘటన జరగ్గా, బుల్లెట్ గాయాలకు గురైన మంత్రి ఎయిర్ లిఫ్ట్ ద్వారా భువనేశ్వర్ తరలించారు. మంత్రి ప్రాణాలు కాపాడేందుకు భువనేశ్వర్ లోని అపోలో ఆసుపత్రి వైద్యులు తీవ్రంగా శ్రమించారు. కానీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. అటు, కాల్పులు జరిపిన ఏఎస్ఐ గోపాలచంద్ర దాస్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పుల ఘటనపై ఒడిశా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

అండర్-19 ఉమెన్స్ వరల్డ్ కప్ విజేత భారత్

ప్రపంచ క్రికెట్ లో భారత అమ్మాయిలు సత్తా చాటారు. దక్షిణాఫ్రికాలో జరిగిన ఐసీసీ మహిళల అండర్-19 టీ20 వరల్డ్ కప్ లో భారత్ చాంపియన్ గా ఆవిర్భవించింది. ఇవాళ పోచెఫ్ స్ట్రూమ్ లో ఇంగ్లండ్ అమ్మాయిలతో జరిగిన ఫైనల్లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత ఇంగ్లండ్ ను 17.1 ఓవర్లలో 68 పరుగులకే కుప్పకూల్చిన భారత్... ఆపై స్వల్ప లక్ష్యాన్ని 14 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ షెఫాలీ వర్మ 15, మరో ఓపెనర్ శ్వేతా సెహ్రావత్ 5 పరుగులు చేశారు. ఆ తర్వాత తెలుగమ్మాయి గొంగడి త్రిష 24 పరుగులతో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించింది. సౌమ్యాతివారి 24 పరుగులతో అజేయంగా నిలిచి భారత్ ను గెలుపుతీరాలకు చేర్చింది. మహిళల అండర్-19 విభాగంలో తొలిసారి నిర్వహించిన ఈ టీ20 వరల్డ్ కప్ ను భారత చేజిక్కించుకోవడం విశేషం.

మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ మృతి

- మొదటి పేజీ తరువాయి

నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2004, 2009లో జరిగిన ఎన్నికల్లో ఉంగుటూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో, అనంతరం రోశయ్య క్యాబినెట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా, కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో పర్యాటకశాఖ మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

పిలుపొచ్చింది కానీ.. వెళ్లను

- మొదటి పేజీ తరువాయి

సచివాలయం ప్రారంభోత్సవం ఫిబ్రవరి 17న జరగనుంది. ఈ కార్యక్రమం అనంతరం అదే రోజున హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహణకు బీఆర్ఎస్ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. అయితే, ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఎందుకు వెళ్లలేదని అప్పట్లో విలేకరులు అడిగినప్పుడు.. తనకు పిలుపు రాలేదని, ఆహ్వానం అందినా వెళ్లేవాడిని కాదని నితీశ్ చెప్పిన సంగతి తెలిసిందే.

ఈసారి కేసీఆర్ నుంచి పిలుపు అందినప్పటికీ పని ఒత్తిడి వల్ల దూరంగా ఉంటున్నానని సమాధాన్‌యాత్రలో భాగంగా కైమూర్ జిల్లాలో పర్యటిస్తున్న నితీశ్ విలేకరులకు చెప్పారు. 'తాను నిర్వహించబోయే కార్యక్రమానికి రావాలని కేసీఆర్ నన్ను ఆహ్వానించారు. పని ఒత్తిడి వల్ల రాలేనని చెప్పా. దాంతో పార్టీ తరఫున ఎవరినైనా పంపమని కోరారు. దాంతో నేను లలన్‌కు చెప్పా. తేజస్వి యాదవ్‌తో కూడా ఓ మాట చెప్పాలని కేసీఆర్ అడిగారు. నేను చేయగలిగింది చేస్తా.. మీరు కూడా తేజస్విపో స్వయంగా మాట్లాడండి అని చెప్పాను.

తెలంగాణలో ఆరోగ్య విప్లవం

హైదరాబాద్, : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఏటికేడు అభివృద్ధి చెందుతున్న వైద్యారోగ్య రంగం.. 2022లో కొత్త శిఖరాలను తాకింది. రాష్ట్ర చరిత్రలోనే అనేక విప్లవాత్మక కార్యక్రమాలకు, పథకాలకు వేదికగా మారింది. అనేక రికార్డులు సొంతం చేసుకొన్నది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలువగా.. కేంద్ర ప్రభుత్వం అనేక అవార్డులు అందించింది. ప్రశంసలు కురిపించింది. ఆదివారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాలను స్పష్టంగా వివరించింది. ప్రతి విభాగంలో ఏడాది కాలంలో సాధించిన వృద్ధిని వెల్లడించింది. ఇందులో ముఖ్యమైన అంశాలను పరిశీలిస్తే

తలసరి కేటాయింపుల్లో మొదటిస్థానం

తలసరి వైద్య బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ ఈ ఏడాది దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మొదటిస్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సగటున ప్రభుత్వం రూ.3,092 బడ్జెట్ కేటాయించింది. గత ఏడాది రెండో స్థానంలో ఉన్న తెలంగాణ ఈసారి టాప్‌కు చేరుకొన్నది. ప్రభుత్వ దవాఖానలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందనడానికి గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో అగ్రస్థానం

దేశవ్యాప్తంగా ఆరోగ్యరంగం స్థితిగతులను కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ అధ్యయనం చేసి 'హెల్త్ ఇండెక్స్' పేరుతో ర్యాంకులను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. గత ఏడాది ఏపీ తర్వాత నాలుగో స్థానంలో ఉన్న తెలంగాణ.. ఈసారి ఆ రాష్ట్రాన్ని అధిగమించింది.

కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

గర్భిణుల్లో పోషకాహార లోపం, రక్త హీనత లేకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని ప్రారంభించింది. మొదటి దశలో 9 జిల్లాల్లో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో పంపిణీ చేసింది. బిడ్డ పుట్టినప్పుడు కేసీఆర్ కిట్ ఇచ్చినట్టుగానే, బిడ్డ కడుపులో ఉండగానే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ ఇస్తున్నది. మొత్తం 8 రకాల వస్తులు అందిస్తున్నది.

మధ్యతరగతి ప్రజల దగ్గరికెళ్లండి

- మొదటి పేజీ తరువాయి

ఆర్థికంగా మోదీ ప్రభుత్వం చేసిన పురోగతికి సంబంధించి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ ఈ సమావేశంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర కేబినెట్ పునర్‌వ్యవస్థీకరణపై చర్చ కొనసాగుతుండడంతోపాటు, ఈ ఏడాది తొమ్మిది రాష్ట్రాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

నేడు అఖిలపక్ష భేటీ

బడ్జెట్ సమావేశాలకు ఒక రోజు ముందు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి పార్లమెంటు భవనంలో సోమవారం ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

కాంగ్రెస్‌కు కొత్త పునాది!

- మొదటి పేజీ తరువాయి

తెలిపాయి. దీంతో రాహుల్ జోడో యాత్ర కాంగ్రెసేతర పక్షాలన్నింటినీ ఆకట్టుకోలేకపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్ వారిలో విశ్వాసం కలిగించలేకపోయారని, తన యాత్ర ద్వారా దేశంలో బీజేపీయేతర ఫ్రంట్‌కు నాయకత్వం వహించే శక్తిని ఆయన సంపాదించలేకపోయారని అంటున్నారు. రాహుల్‌గాంధీ మాత్రం తాను చేపట్టిన భారత్ జోడో యాత్ర.. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు జాతీయ స్థాయి ప్రభావాన్ని సృష్టించిందని ఆదివారం ప్రకటించారు. కొన్ని విభేదాలున్నా.. ప్రతిపక్షాలన్నీ ఆర్ఎసఎస-బీజేపీని ఎదుర్కొనేందుకు ఏకమవుతాయని పేర్కొన్నారు.

అందరివాడినని చాటుకునే ప్రయత్నం..

కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా సాగిన భారత్ జోడో యాత్రను గత ఏడాది సెప్టెంబరు 7న ప్రారంభించిన రాహుల్‌గాంధీ.. దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గుండా 145 రోజులపాటు 4080 కిలోమీటర్ల దూరం నడిచారు. యాత్రలో అనేక కీలక జాతీయ అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా దేశ ప్రజల్లో బీజేపీ, ఆర్ఎసఎస్ విద్వేష భావాల్ని రేకెత్తిస్తున్నాయంటూ వాటి తీరును ఎండగట్టారు. దేశంలో ఉదారవాద, ప్రగతిశీల రాజకీయాలను ఆశిస్తున్న అనేక మంది తటస్థులు, మేధావులు, చరిత్రకారులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సాంకేతిక నిపుణులు, కళాకారులు, రచయితలు, విద్యార్థులు రాహుల్‌తో చేయి కలిపి నడిచారు. అన్ని కులాలు, మతాల వారితో మాట్లాడగలగడం, అన్ని మతాల మందిరాలను సందర్శించడం, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సమాధిని కూడా సందర్శించడం ద్వారా రాహుల్‌గాంధీ దేశంలో తాను అన్ని వర్గాలకు చెందిన వాడిగా రుజువు చేసుకునే ప్రయత్నం చేశారు. రాహుల్ యాత్ర రాజకీయాలకు అతీతమైనదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నా.. దేశంలో బీజేపీ భావజాలాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులన్నింటినీ తన యాత్ర ద్వారా కూడగట్టుకోగలిగారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిరుద్యోగం, రైతుల సమస్యలు,తీవ్రతరమవుతున్న అసమానతలు, పెరుగుతున్న ధరలు, దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ, చైనా దురాక్రమణను అడ్డుకోలేకపోవడం కార్పొరేట్ల ఉచ్చులో దేశం ఇరుక్కోవడం గురించి చర్చను రాహుల్ రేకెత్తించగలిగారు.

ఉనికి కోల్పోతున్న పార్టీకి యాత్రతో పునాది..

తన పాదయాత్ర ద్వారా దేశంలో కాంగ్రెసను బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా రాహుల్ తీర్చిదిద్దలేకపోవచ్చునేమో గానీ.. ఉనికి కోల్పోతుందనుకున్న పార్టీకి కొత్త పునాది కల్పించారని కాంగ్రెసవాదులు భావిస్తున్నారు. పార్టీ భవిష్యత్తును నిర్మించేందుకు ఇంకా అవకాశాలున్నాయన్న ఆశలను రాహుల్ యాత్ర ద్వారా రేకెత్తించారని అంటున్నారు. ముఖ్యంగా ప్రజల్లో మోదీ ప్రభుత్వం తీరుతెన్నుల పట్ల ఒక ఆలోచనను కలిగించడంలో రాహుల్ కృతకృత్యులయ్యారని, ఈ యాత్ర కల్పించిన పునాది ఆధారంగా వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమయ్యేందుకు అవకాశాలున్నాయని వారు పేర్కొంటున్నారు. త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు.. భారత్ జోడో యాత్ర తర్వాత కాంగ్రెస్ సత్తా నిరూపించుకునేందుకు అవకాశం కల్పించనున్నాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కర్ణాటకలో విజయం సాధిస్తే దేశంలో ప్రత్యామ్నాయ కూటమికి రాహుల్ నేతృత్వం వహించేందుకు ఆస్కారం కలుగుతుందని అంటున్నారు.

కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

హైదరాబాద్, : ప్రపంచ పర్యావరణ, జలవనరుల సమావేశాల్లో కీలకోపన్యాసం చేయాలని ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావును అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ నేతృత్వంలోని పర్యావరణ-నీటి వనరుల సంస్థ (ఏఎస్‌సీఈ-ఈడబ్ల్యూఆర్ఐ) ఆహ్వానించింది. అమెరికాలోని హెండర్సన్‌లో మే 21 నుంచి 25 తేదీల మధ్య ఈ సమావేశాలు జరగనున్నాయి. ఆరేండ్ల క్రితం 2017 మే 22న అమెరికాలోని శాక్రమెంటోలో నిర్వహించిన ఈ సంస్థ వార్షికోత్సవంలో కేటీఆర్ పాల్గొన్నారు. అప్పుడు ముఖ్యోపన్యాసం చేసిన కేటీఆర్.. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర కార్యక్రమాలను వివరించారు. ఈ భారీ పథకాలను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దేశించిన సాహసోపేతమైన, ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను ఆ నాటి సమావేశంలో మంత్రి కేటీఆర్ వివరించారు. ఏఎస్‌సీఈ-ఈడబ్ల్యూఆర్ఐ మేనేజింగ్ డైరెక్టర్ బ్రియాన్ పార్సన్స్‌తోపాటు అధ్యక్షుడిగా ఎన్నికైన షిర్లీ క్లార్ నాయకత్వంలో ఓ ప్రతినిధి బృందం ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించింది. ప్రాజెక్టు పరిధి-సామర్థ్యంతోపాటు నిర్మాణంలో చూపించిన అద్భుతమైన వేగానికి ఆ ప్రతినిధి బృందం ఆశ్చర్యపోయింది. 177 దేశాలకు చెందిన 1,50,000 కంటే ఎకువ మంది సివిల్ ఇంజినీర్లు అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్‌లో సభ్యులుగా ఉన్నారు. 1852లో స్థాపించిన ఈ సంస్థ అమెరికాలోనే అతి పురాతన ఇంజినీరింగ్ సొసైటీ. భవిష్యత్ తరాల కోసం పర్యావరణ సమస్యల పరిషారంతోపాటు నీటి వనరుల సంరక్షణపై ఈ సొసైటీ పనిచేస్తున్నది.

'మన ఊరు-మన బడి' 1న ప్రారంభం

- మొదటి పేజీ తరువాయి

ఫిబ్రవరి 1న ప్రారంభిస్తామని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లల్లోనూ 12 రకాల వసతులు కల్పించేందుకు ఈ పథకానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే 1200 పైచిలుకు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఒకే నియోజకవర్గంలో పనులు పూర్తయిన పాఠశాలలు అధికంగా ఉంటే తదుపరి రోజుల్లో ప్రారంభించుకోవచ్చని చెప్పారు. జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్లతో సమన్వయం చేసుకొని పండుగ

సీఎం సహాయక నిధి పేదలకు వరం.

కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన భార్గవి కి 40 వేల రూపాయల చెక్కును పిట్లం ఎంపిపి కవిత విజయ్ అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం సహాయనిది పేదలకు వరమని ఆయన అన్నారు. వివరాల్లోకి వెళ్తే ఆదివారం రోజున అల్లాపూర్ గ్రామానికి చెందిన భార్గవికి మంజూరైన 40000 సహాయనిది చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి వివిధ రకాల జబ్బుల బారిన పడి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు బాధితులకు ప్రభుత్వం సీఎం సహాయనిది ద్వారా చేయితనిచ్చి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ గ్రామ రైతుబంధు అధ్యక్షులు అంబారెడ్డి నాయకులు గోపాల్ రెడ్డి గోవిందరావు శంకర్ గంగారం పాల్గొన్నారు.

తొమ్మిది మంది పేకాట రాయళ్లు అరెస్ట్, ఇద్దరు పరార్

ఎల్బీనగర్ : హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనన్య ఎకో – రిసార్ట్ శృతి రూంలో కొందరు వ్యక్తులు డబ్బు బెట్టింగులు అడుతున్నట్లు సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించగా పదకొండు (11) మంది వ్యక్తులు డబ్బు బెట్టింగు చేస్తూ ఉండగా (9) మంది పట్టుబడ్డారు ఇద్దరు(2) పరారీలో ఉన్నారు. 1.జినుకుంట్ల జగన్ తండ్రి శంకరయ్య చిట్యాల (పరారీ),2.కంచుకోట మోహన్ రావు(42)తండ్రి నర్సయ్య పొదిలి, ప్రకాశం జిల్లా,3.గాజుల వెంకటపతి(40)తండ్రి వెంకటేశ్వర్లు దర్శి, ప్రకాశం జిల్లా,4.గంగా వెంకట్ రెడ్డి(31)తండ్రి శ్రీను,హౌసింగ్ బోర్డ్ కాలనీ,కూకట్పల్లి,5.సంద కృష్ణ(37)తండ్రి రాములు,బాడంగ్ పెట్,6.యెల్లూరి సురేష్(42)తండ్రి తిరుపతి,సాయినగర్, అల్కాపురి,7.తనీరు అశోక్(32)తండ్రి శ్రీను,వెంకటేశ్వర కాలినీ, సరూర్ నగర్,8.బాలమోని మధు(40)తండ్రి కృష్ణయ్య,రైతుబజారు,వనస్థలిపురం,9.టి.సత్యనారాయణ(45)తండ్రి సీతారామయ్య, సరూర్ నగర్,10.బండారు మహేష్(22)పుల్లయ్య,అకొండురు,కృష్ణ జిల్లా,11.వీరమల శంకర్ గౌడ్, ఆకాశనగర్, హైదరాబాద్(పరారీ). స్వాధీనం చేసుకున్న నగదు 3,67,140/–,8 మొబైల్ ఫోన్లు,4 ప్లేయింగ్ కార్డ్స్, 9 మంది వ్యక్తులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించాము ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

బిఆర్ఎస్ లో నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



వట్టిపల్లి :–వట్టిపల్లి మండల పరిధిలోని బిజిల్ పూర్ గ్రామం లోనుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరికలు కేరూర్ విట్టల్, దప్పు దుర్గయ్య, బోడలా రాములు, ఖాదిరాబాద్ దుర్గయ్య, ఈరోసు దుర్గయ్య, పూర్ర శంకరయ్య, కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన పిట్లం మండల మాజీ వైస్ ఎంపీపీ నర్సా గౌడ్ సోదరుడు దిగంబర్ గౌడ్ అనారోగ్యంతో ఇటీవలే రెండు రోజుల క్రితం మరణించడంతో ఆ వార్త తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను స్వగృహానికి వెళ్లి జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ హనుమంత్ సిందే పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులోనే అనంత లోకాలకు వెళ్లిపోవడం బాధాకరమైన విషయం అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో, పిట్లం మండల జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కవిత విజయ్, పిట్లం గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి రమేష్, తెరాస నాయకులు మహిపాల్ రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి సమక్షంలో ఆదివారం వివేక నగర్ కు చెందిన సుమారు 50 మంది శశాంక్ గౌడ్ మరియు అతని మిత్ర బృందం యువకులు బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ ,జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివేక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం మునిపెన్నడూ జరగని అభివృద్ధి జరిగిందని అభివృద్ధిని చూసి నేడు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నామని అన్నారు..

మన్సూరాబాద్ డివిజనులో ఉదయపు నడకలో అభివృద్ధి పనుల పరిశీలించారు

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ లో వివిధ కాలనీలలో ఉదయం 4:30 నిమిషాల నుంచి స్థానిక నాయకులు వివిధ కాలనీలు వాసులచే కలసి పలు కాలనీల యందు పాదయాత్ర నిర్వహించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. లెక్చరర్స్ కాలనీ, బాలాజీ నగర్, త్యాగరాయ నగర్, కేవీఎన్ రెడ్డి నగర్, ఆదిత్య నగర్, శ్రీరామ్ నగర్, లక్ష్మీ భవాని నగర్, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ 2, సిరిహిల్స్, రాజరాజేశ్వరి కాలనీ, శివగంగా కాలనీ, స్వాతి రెసిడెన్సి, అంజలి రెసిడెన్సి, పవనగిరి కాలనీ వీరన్నగుట్ట, యందు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిలో భాగంగా నూతన సిసి రోడ్లు మంచినీటి పైపులైన్ స్తంభాలు డ్రైనేజీ వ్యవస్థ పార్కుల ఆధునికరణ అవసరం ఉన్న చోట ట్రంక్ లైన్స్, బాక్స్ డ్రైన్స్ నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన రహదారి మీద సమస్యలు వాటర్ లైన్ డ్రైనేజీ రోడ్లు పూర్తి చేసిన తర్వాత పూర్తి చేయడం జరుగుతుంది. నియోజకవర్గ పరిధిలో రాబోయే రోజుల్లో కాలనీవాసులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే తమదేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ మేనేజర్ వినోద్,ఎఈ.రాజు, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విట్టల్ రెడ్డి, సామ తిరుమల్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి, మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, నాయకులు కోసం వెంకట్ రెడ్డి, రమేష్, చంద్రారెడ్డి, కె.కె పాల్ గౌడ్,జక్కిడి రఘువీర్ రెడ్డి,రమేష్, పారంద నర్సింగ్,అనిల్, జగదీష్,రవి,పలు కాలనీల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫిల్మ్ స్టోరీ ట్రూ లవ్ నెవెర్ డీస్

జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడు నూతల గ్రామంలోని ఎలికట్టే తరుణ్ గౌడ్ ఆధ్వర్యంలోని ఈ సాంగ్ ను విడుదల చేయడం జరిగింది

ఇది ఒక పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లవ్ స్టోరీ . ఇప్పుడున్న జనరేషన్ లో ఇటువంటి సినిమాలు రావడం చాలా అరుదు .. కథలో కి వెళ్తే ..ఒక అమ్మాయి ఒకరిని ట్రూ గా లవ్ చేస్తే తను ఆఆ ప్రేమ ను కాపాడుకోవడం కోసం. ఎంతవరకు అయిన తెగిస్తుంది..అనేదే ఈ ఇండిపెండంట్ ఫిల్మ్ స్టోరీ... బీబీ ట్రూ లవ్ నెవెర్ %ణఱవ%'%o% . బీబీ. లోని ఒక సింగిల్ లిరికల్ వీడియో సాంగ్ ..... ఎడబాటు నన్ను చేయకు .... . అనే సాంగ్ ...శ్రీ విగ్నేశ్వరాక్రియేషన్ .. యూట్యూబ్ చానెల్ లో శనివారం రోజున .. సాయంత్రం ..6.పీఎం కి రిలీజ్ చేశారు... సాంగ్ ప్రేక్షకుల నుండి .మంచి ఆధారణ . పొందుతుంది..దీనిని... దీనిని వరంగల్ జిల్లలోని ..కొడకండ్ల మండలం ఏడునూతుల ... గ్రామం ...లోని. ... ఎలికట్టే .. తరుణ్ గౌడ్ కాన్వాయిగూడెం తాండాల ..కవిత ...గారు నిర్మిస్తున్నారు.. ఎలికట్టే ప్రేమ్ గౌడ్ డైరెక్ట్ చేస్తున్నారు .. దీనికి. సంగీతం .. హరికృష్ణ..కే .... పాటలు ... శేఖర్...బి .... ఎడిటింగ్ ... మణికంఠ..ఎం . లొకేషన్ ఎడిటింగ్ షేక్ సద్దాం గుర్రం ప్రభాకర్ .. ప్రొడ్యూసర్ ఎలికట్టే తరుణ్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఈ సినిమాను. రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాము..ఈ సాంగ్ ని. ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు ఆయన.

మేము మీకు కథను ఎంత అందంగా చూపిస్తున్నమో...మీరు చూసిన ఆ లిరికల్ వీడియో సాంగ్ చూస్తే అర్థం అవుతుంది ...అంత అందంగా రావడానికి .. నేనూ స్టోరీ రాసుకున్నప్పుడు...దానికి ఏ లోకేషన్స్ అవుతే బాగుంటాయో నాకు తెలియలేదు ఆ టైమ్ లో షేక్ .. సద్దాం హుస్సేన్.గుర్రం ప్రభాకర్ కాంటాక్ట్ అయ్యాను నేను ఇలా స్టోరీ రాశాను ..అని ఒక్క మాట చెప్పగానే .. వాళ్ళు వెంటనే కొన్ని రోజుల పాటు. లోకేషన్స్ చూడటానికి సమయం కేటాయించి. షూటింగ్ అయ్యిన్నన్ని రోజులు మాతో పాటు అక్కడే ఉండి .. మాకు చాలా సపోర్ట్ చేశారు ఇక ముందు కూడా మీరు ఎన్నీ సినిమాలు తీసిన మీకు మేము అండ్ మన ఏడునూతల ..ఎటువంటి సపోర్ట్ కావాలన్న చేస్తాను అని చెప్పడం జరిగింద...వాళ్లకు చాలా థాంక్స్ అండి ....

బలమైన కార్మికోద్యమాలు నిర్మిద్దాం

- సింగరేణి కాంట్రాక్టు కార్మిక హక్కులకై పోరాడుదాం
- రాష్ట్ర ఏడవ మహాసభలో ఐఎఫ్టియు ఆల్ ఇండియా కార్యదర్శి బూర్గుల ప్రదీప్ పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ 7 వ రాష్ట్ర మహాసభలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఉర్దూగర్ (షాది ఖానా) లో జరిగింది.ఈ రాష్ట్ర మహాసభలకు, సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లకు చెందిన సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య (%×ఖీఖ%) జాతీయ ప్రధాన కార్యదర్శి, బి. ప్రదీప్ ముఖ్యఅతిథిగా ఈ మహా సభలకు విచ్చేసి కార్మికుల ను ఉద్దేశించి ప్రసంగించారు. (%×ఖీఖ%) జాతీయ ప్రధాన కార్యదర్శి, బి. ప్రదీప్ మట్లాడుతూ ఒకనాడు దేశ బొగ్గు పరిశ్రమ జాతీయ పరిశ్రమగా ఉండేదని, ఈరోజు దేశ ప్రయోజనాలను కార్పొరేట్లకు తాకట్టు పెడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి అనేక హక్కులను, సౌకర్యాలను, నాలుగు లేబర్ కోట్లు కార్పొరేట్లకు అనుకూలంగా తేవడం ద్వారా, కార్మికుల జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, స్థిరమైన ఉపాధి అవకాశాలు లేకుండా 8,00000 కార్మికులు ఉన్న పరిస్థితి నుండి ఈరోజు మూడు లక్షల కు దిగజార్చి జాతీయత పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని అయన అన్నారు. జాతీయ ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాల కోసం అభివృద్ధి చేయబడిన దేశ పారిశ్రామిక రంగాన్ని కారు చౌకగా కార్పొరేట్లకు అమ్మడమే నేడు మోడీ జాతీయ విధానంగా కొనసాగుతున్నదనీ మండిపడ్డారు. 8 సంవత్సరాల మోడీ పాలనలో దేశంలోని పెట్టుబడిదారులు, ఆదాని అంబానీ లాంటివాళ్ళు ప్రపంచ కుబేరుల జాబితాలో రెండు మూడో స్థానాలకు చేరుకుని దేశ పారిశ్రామిక ప్రగతిని శాసించే స్థాయికి మోడీ ప్రభుత్వం వారికి ప్రయోజనాలు చేకూర్చిందని. బొగ్గు రంగం తో పాటు ప్రభుత్వ ఆజమయిషి కింద నడవాల్సిన అనేక కీలక పరిశ్రమలు సైతం ఈరోజు కార్పొరేట్లకు అమ్మి వేయబడ్డాయని. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు భిన్న మైనదేమి కాదు దేశ ప్రైవేటీకరణ కార్పొరేటీ కరణ విధానాలను వ్యతిరేకిస్తూ, రాష్ట్రంలో కీలకమైన సింగరేణి లో మాత్రం, ప్రైవేటీకరణను వేగంగా అమలు జరుపుతున్నారని. కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి,30,వేలమంది,కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకొని, ఆ దోచుకున్న దానిని లాభాలుగా ప్రకటిస్తున్నారని. కార్మికుల శ్రమ దోపిడితో వచ్చిన లాభాలు తప్ప సింగరేణిలో వాస్తవ లాభాలు లేవని, సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు పై లాభాలు ప్రభుత్వ పథకాలకు వందలు వేల కోట్ల రూపాయలు తరలించుకుంటుందని, వేతనాలు పెంచటం లో వివక్షత ప్రదర్శిస్తున్నాయని అయన అన్నారు. ఇప్పటివరకు కాంటాక్ట్ కార్మికులు సాధించుకున్న హక్కులు సౌకర్యాలు అన్ని కూడా తమ పోరాటాల ద్వారానే సాధించుకున్నారని. శ్రమ దోపిడీ పాల్పడుతున్న సింగరేణి గానీ, ఓట్లు దండుకుంటున్న పాలకవర్గాలు గాని, కార్మికులకు ఒరగ పెట్టింది ఏమీ లేదని. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, పర్మినెంట్ గని కార్మికులతో ఐక్యత సాధించాలని. పర్మినెంట్, కాంటాక్ట్ కార్మికుల సమస్యలు వేరువేరుగా లేవు, ప్రైవేటీకరణ కత్తి ఇద్దరిపై వేలాడుతున్నదని అయన హెచ్చరించారు. కనుక కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికుల ఐక్యత హక్కులు సౌకర్యాల సాధనకు, ప్రేవీటికరణ, కాంట్రాక్టికరణ కు వ్యతిరేకంగా సింగరేణి పరిరక్షణకు చేసే పోరాటాలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక వర్గ పరిరక్షణకు దారి తీస్తాయి అని అన్నారు. గత పోరాట అనుభవాలను, సమీక్షించుకొని, భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవాలని, తగు నాయకత్వాన్ని ఎంపిక చేసుకొని ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అమరవీరుల జెండాను రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం ఎగరవేయగ, అమర సంతాపాన్ని రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకన్న ప్రవేశపెట్టారు.

ఈ కార్యక్రమంలో కందగట్ల సురేందర్ గౌని నాగేశ్వరరావు మోత్కూరి మల్లికార్జున్, అశోక్, మొగిలి, యధగిరి, మల్లేష్, కోటిలింగ%శీ%, అంజయ్య, శోభ, బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక జన మోర్చా తెలంగాణ ఆధ్వర్యంలో బహు భాషా కవిసమ్మేళనం" గణతంత్ర దేశంలో సద్భావనా స్ఫూర్తి"

రవీంద్రభారతి హైదరాబాద్ లో 29-01-2023 ధార్మిక జన మోర్చా తెలంగాణ ఆధ్వర్యంలో బహు భాషా కవిసమ్మేళనం " గణతంత్ర దేశంలో సద్భావనా స్ఫూర్తి "అంశం మీద కవులు కవితలు వాట్స్ యాప్ గ్రూప్ లో పంపంగా అందులో అంశానికి అనుగుణంగా వున్న కవితలను ఎంపిక చేసి కవులకు సన్మానం చేయుటకు ఈ రోజు ఈ కార్యక్రమం లో కార్య నిర్వహణా కర్త మొహ్మద్ అబ్దుల్ రషీద్ రచయిత,అనువాదకులు కవి,సమన్వయకర్త సాదిక్ అహ్మద్ ఈ సభను ముందుండి నడిపించడంలో కృతకృత్యులయ్యారు. సభాధ్యక్షులుగా జనాబ్ సాదిక్ అహ్మద్ ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్, విశిష్ట అతిథిగా మంత్రి శ్రీదేవీ, మామిడి హరికృష్ణ, గౌరి శంకర్ మొదలగు పెద్దలు విచ్చేసి కవులు సమాజానికి చేసే సేవను కొనియాడారు.సమాజంలో వున్న రుగ్మతలను పారదోలేవాడు కవి అనే అభిప్రాయాన్ని అందరూ వాఖ్యానించి కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. ముందుగా రవీంద్రబాబు అరవా డాక్టర్ వి.డి.రాజగోపాల్ రచించిన ముప్వన్నెల జెండా గజల్ ట్యూన్ కట్టి పాడి అందరి మనసులు దోచుకున్నారు కవులు రవీంద్రబాబు అరవా,కొదాటి అరుణ, జవెరీయా, హసీనా బేగం, మలేకార్ నాగజ్యోతి, గాయత్రి దేవి,వైరాగ్యం ప్రభాకర్, సత్య మొండ్రెటి ఇంకా ఇలా ఎంపిక అయిన కవులు కవియిత్రులందరికి ఘనంగా సన్మానం జరిపించారు.

నియమాక పత్రం అందుకున్న తాళ్లపల్లి యాదగిరి గౌడ్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన తాళ్లపల్లి యాదగిరి గౌడ్ సూర్యాపేట జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమాక పత్రం అధ్యక్షులు చిత్తలూరి నారాయణ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చోగాని శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గౌడ సంఘానికి చేదోడు వాదోడుగా జిల్లా వ్యాప్తంగా కల్మషం లేకుండా భేదాభిప్రాయాలు లేకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు ఆకుల ఉప్పలయ్య గౌడ్,తొట్ల ప్రభాకర్ గౌడ్ రాములు గౌడ్ బిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాడితేనే ఇంటి జాగ వస్తుంది

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారీ!

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో సిపిఐ ఆధ్వర్యంలో పాపాయిగూడ భూదాన భూమిలో గుడిసెలు వేసి నేటికీ 8 వ రోజు చేరింది. ఈ సందర్భంగా వేలాది మంది తో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజ్ రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి లు ప్రసంగిస్తు భూ స్వాములకు,కబ్జాదారులకు వ్యతిరేకంగా ప్రజలు ధైర్యంగా పోరాటంలో పాల్గొనాలని అలాగైతేనే ఇంటి స్థలాలు సాదించాలని పిలుపునిచ్చారు, ఇక్కడ ప్రజలుకు మౌలిక సదుపాయాలు లేక నీళ్లు, మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు అనుభవిస్తున్నారని దానికి పార్టీగా మావంతు జనసేవ దల్ కార్యకర్తలతో సహాయ సహకారాలు అందిస్తామని భవిష్యత్తు పోరాటం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలనీ రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం మాపై అక్రమ కేసులు పెట్టారని సిపిఐ పార్టీ దేనికి బయపడరని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు సామిడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్,దిగోజు వేణుగోపాల్ చారీ,యేశాల నర్సింహా, పొన్నాల యాదగిరి, కేతరాజు నర్సింహా,దాసరి ప్రసాద్, చిర్ర శేఖర్, దాదిమల్ల

నారాయణ, నారాయణ రెడ్డి, సైదులు, పుల్లయ్య, నవనీత, అరుణ, దేవమ్మ, సుజాత, సక్క నాయక్, శ్రీదేవి, సుభద్ర, వెంకటేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘననివాళులు

- హనుమగల్ బస్తివాసులు

ఎల్బీనగర్ : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమగల్ బస్తిలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎనిమిదవ ఆదివారం ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయ ఈశ్వర్, బోడ నరసింహ, తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్, గుడేటి లింగస్వామి, జయ జంగయ్య, గగాని కిషన్, గగాని రాము, జెనిగె అరవింద్, దుబ్బాక నవీన్, కాటపాక పెద్ద యాదయ్య,జెనిగె శివ, చెరుకూరి చైతన్, బస్తి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెగాసిటీ స్కూల్లో 25వ వార్షికోత్సవ సంబరాలు

- మెగా సిటీ స్కూల్ చైర్మన్ సుబ్బారెడ్డి
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- ఎంఈఓ హీరియా నాయక్

ఎల్బీనగర్ : హయత్ నగర్ లో గల మెగాసిటీ స్కూలు వారు నిర్వహించిన 25 వార్షికోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిలుగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎంఈఓ హీరియా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా 25 వ వార్షికోత్సవ సంబరాలకు ఆహ్వానించిన చైర్మన్ సుబ్బారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక అంచలంచెలుగా ఎదుగుతూ సిల్వర్ జూబ్లీ సంబరాలను నిర్వహించడం చాలా సంతోషం అని పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్చుకు ప్రతి సంవత్సరం అనేకమైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని విద్యార్థిని, విద్యార్థులు కూడా తమ వంతు బాధ్యతగా స్కూల్లో మంచి విద్యాబుద్ధులు నేర్చుకుంటూ మెగాసిటీ స్కూల్ యాజమాన్యానికి, హయత్ నగర్ డివిజన్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఎల్బీనగర్ : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ బతుకమ్మ కుంట నందు గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ముద్దగౌడ్ చంద్రకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ డిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగౌడ్ రామ్మోహన్ గౌడ్. ఈ కార్యక్రమంలో పంగా శ్యాం కుమార్, పల్లె కృష్ణగౌడ్, నక్క వెంకటస్వామి, యాదవ్, అశోక్, సింగ్, లక్ష్మణ్ గౌడ్, నాగరాజు గౌడ్, కాశీనాథ్, యాది, ముదిరాజ్, టింకు, హరి, వెంకటేష్, రమణ, సంతోష్, దత్తు, మధు, మహేష్, అంజి, జంగం రాజు, మనీ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సదరం స్లాట్ బుకింగ్ సంఖ్యను పెంచాలని కలెక్టర్ కు వినతి

- పెద్ద వంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరి
- గౌరవ "శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ & RWS శాఖ మంత్రి గారి ఆదేశాల మేరకు

తొర్రూర్ డివిజన్ : ఈరోజు తొర్రూర్ లో పెద్దవంగర మండలంలోని ప్రస్తుతం కన్వాయిగూడెం గ్రామంలో దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్ తేదీలలో మండలంలోనే ఒక్కరికి మాత్రమే స్లాట్ బుక్ అవుతున్నాయి, మిగతా వారికి సదరం స్లాట్ బుకింగ్ కావడం లేదు కనుక సదరం రెన్యూవల్ స్లాట్ %డ%న్యూ సదరం స్లాట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ శశాంక గారి దృష్టి తీసుకెళ్లినా %వీర్రా% ఈదురు రాజేశ్వరి పెద్దవంగర గారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఇదేవిదంగా దివ్యాంగుల సమస్యలు ఉన్నాయని కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగిందని అన్నారు.
వెంటనే గౌరవ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి,సదరం స్లాట్ సంఖ్యను పెంచి,సమస్యలు రాకుండా చూసుకోవాలని సంబందిత %ణ=ణూ ర్రాణ% ని ఆదేశించడం జరిగింది.
%వీర్రా% గారితో మండల %దీ=నా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, %దీ=నా% నాయకులు మద్దెల ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, కన్వాయిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కాసాని కుమార్ ఉపసర్పంచ్ తండల చంద్రయ్య తదితరులు ఉన్నారు..

ప్రజారోగ్య రక్షణలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

తొర్రూర్ డివిజన్ :ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్ లో రాష్ట్ర ఆర్ఎంపి,పిఎంపీల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆర్ఎంపిల సంఘం మండల అధ్యక్షుడు గొడిశాల నవీన్, ఆర్ఎంపీల తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని,ఇంటి దగ్గరే తక్షణ ప్రాథమిక వైద్య సాయం అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో గ్రామీణ వైద్యుల కృషి ఎనలేనిదని తెలిపారు.గ్రామీణ వైద్యుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీనిచ్చారు. ఆర్ఎంపీలకు ప్రభుత్వ పరంగా గుర్తింపు లభించేలా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నదని, ఇందులో భాగంగా వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు చేపడుతున్నదన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్ఎంపీల సమస్యలను ప్రస్తావించాలని మంత్రిని ఆర్ఎంపీలు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు షేక్ అంకూస్,జిల్లా సహాయ కార్యదర్శి దొంతు సత్యం, డివిజన్ కోశాధికారి అంబదాసు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి,రైతు సమితి మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు కోఆర్డినేటర్ పంజా కల్పన, ఆర్ఎంపీ సంఘం కోశాధికారి రాగి జగదీష్, ప్రధాన కార్యదర్శి కళాధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం రవీందర్, సలహాదారులు విద్యాసాగర్, సారయ్య,శీలం లింగన్న,పంజాల శంకర్,కమిటీ సభ్యులు రవి, కుమార్,ప్రకాష్,కమలాకర్,నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది

ఆత్మ రక్షణకు కరాటే విద్య దోహద పడుతుందని రాష్ట్ర కరాటే అధ్యక్షుడు ఊరుకొండ చంద్రశేఖర్ అన్నారు.
ఆదివారం డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో శ్రీధర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.
కరాటే అధ్యక్షుడు చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు.
40 మంది విద్యార్థిని విద్యార్థులు కరాటే టెస్టులో పాల్గొనగా 12 మంది బ్రౌన్ బెల్ట్ లో, 28 మంది విద్యార్థులు ఆల్ కలర్ బెల్ట్ ల విభాగాల్లో ఉత్తీర్ణత సాధించారు.
విద్యార్థులకు కరాటే శిక్షణను అందించిన మాస్టర్ సోమ శ్రీధర్ ను అభినందించారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ....

కరాటే విద్య ద్వారా ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవచ్చన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే విద్యతోపాటు కరాటేను నేర్చుకోవాలని సూచించారు.

కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మ రక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని తెలిపారు. నిరంతరం సాధన చేయడం వలన క్రమశిక్షణ, ఆరోగ్యము అలవడుతుందని ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వింజమూరి సుధాకర్,
వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పెదగాని సోమయ్య, పెదగాని కళావతి సోమన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు పెదగాని కళావతి,వాకర్స్ ప్రతినిధులు వల్లపు మహేష్,గణపురం రామకృష్ణ,సోమ రాములు,కరాటే విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వైద్యానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలి

- కేంద్ర ప్రభుత్వాలు రేపటి బడ్జెట్లో విద్యకు 10% కేటాయించాల
- రాష్ట్ర ప్రభుత్వం విద్యకు30% విధులను కేటాయించాలి
- అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్

తొర్రూర్ డివిజన్ : స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యకు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని కేంద్ర బడ్జెట్లో విద్యకు 10% నిధులు రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 30% నిధులు ఇవ్వాలని కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చిన్నచూపు చూస్తున్నాయని కేంద్ర బడ్జెట్లో గత రెండు సంవత్సరాల నుంచి విద్యకు మూడు శాతం మించి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందని 2014 15 బడ్జెట్లో 10.89% శాతం నిదుర కేటాయించినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆ తర్వాత సంవత్సరాల నుంచి విద్యకు ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారని గత రెండు సంవత్సరాల బడ్జెట్లో విద్యకు నిధులు ఆరు శాతం పెంచడం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో దేశంలోని కేరళ మహారాష్ట్ర పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రాల్లో 25% పైగా నిధులు కేటాయిస్తున్న మన రాష్ట్రంలో ఇలా ఆరు శాతం కేటాయిస్తూ మన రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాల ఆదర్శంగా తీసుకోమని చెప్పడం చూస్తుంటే సిగ్గు అనిపిస్తుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు 30% నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం 10% నిదురి కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు వస్తాం సాయికిరణ్, కిన్నెర సోయల్, యశ్వంత్, ముఖేష్,నరేష్,నరేందర్పాల్గొన్నారు

మండల పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

- మహబూబా జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్లో కస్తూరి పులేందర్ అధ్యక్షతన తొర్రూరు మండల పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

తొర్రూర్ డివిజన్ : కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల వెంకన్న మరియు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ ఇలాంటి సమ్మేళన కార్యక్రమాలు పెట్టుడు చాలా సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా పద్మశాలీలు ఐక్యతతో ఉండి ఏదైనా సాధించవచ్చు అని రాజకీయరంగంలో కూడా మనం ఎదగాలని ఎవరికి తలంచవద్దని అన్ని రంగాలలో పద్మశాలీలు ముందుండాలని మనం పద్మశాలి బిడ్డలమై పుట్టినందుకు చాలా గర్వించాల్సిన విషయం అని అన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పద్మశాలి లకు పెన్షన్ ఇవ్వాలని మహబూబాద్ జిల్లాలో టెక్స్ టైల్ పార్క్ నిర్మించాలని మరియు పద్మశాలి బందు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకటనారాయణ ప్రొఫెసర్, డాక్టర్ చందమల్లయ్య రాష్ట్ర కన్వీనర్, డాక్టర్ కూరపాటి రమేష్, మార్త రమేష్ ,ఆలువల రామకృష్ణ ,పెండం రమేష్ ,భూదారపు శ్రీనివాస్, కూరపాటి సోమయ్య, గడ్డం ఈశ్వర్ ,కోట వెంకటేశ్వర్లు, ఎనగందుల సంతోష్ కుమార్, అంకం సురేష్,చిలుకమారి భాస్కర్, రేగొండ వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్ ,గౌరీ శ్రీనివాస్, మహబూబాద్ జిల్లా మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామాల పద్మశాలి కుల బాంధవులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్క సభ్యుడికి పౌరుడికి చట్టాలు పై హక్కులపై అవగాహన అవసరం

అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్

తొర్రూర్ డివిజన్ :ఆదివారం సంగారెడ్డి జిల్లా కొల్లూరు నగేష్ అంజమ్మ డివిజన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మానవ హక్కుల న్యాయా సేవా సంఘం రౌండ్ టేబుల్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ అంబేద్కర్ కు మహాత్మ జ్యోతిరావు పూలమాలు వేసి అనంతరం కమిటీ సభ్యులతో నియామక పత్రాలు అందజేసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, నియోజకవర్గ పరిధిలో మండల పరిధిలో చేయవలసిన పనులు చేయకూడని పనులు సభ్యులతో చర్చించడం జరిగిందని అన్నారు, మహిళలు,వినియోగదారుల చట్టాలు బాలబాలికల,కార్మికుల చట్టాలు, సమాచార హక్కు చట్టం, హలో అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు, పై జరుగుతున్న దాడులు ఈ సందర్భంగా కొల్లూరు నగేష్ అంజమ్మ మాట్లాడుతూ నియోజకవర్గాల్లో మండల పరిధిలో. సభ్యులతో చర్చించి హ్యూమన్ రైట్స్ సేవలు మరింత వేగవంతంగా. విస్తరింప చేస్తావని సందర్భంగా గుర్తు చేశారు, త్వరలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని డివిజన్ ప్రెసిడెంట్ నగేష్ అంజమ్మ తెలిపారు, ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్. స్థానిక సర్పంచిరాజు ,ఎంపీటీసీ, సెక్రటరీ,విలేకర్ చాందు,నగేష్ అంజమ్మ డిస్ట్రిక్ ఉమెన్ ప్రొటెక్షన్ వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, రాధిక కృష్ణవేణి,నరసమ్మ, కోయిరు మండలం మల్లమ్మ వైస్ ప్రెసిడెంట్, టి విజయలక్ష్మి జాయింట్ సెక్రటరీ, అందోల్ నియోజకవర్గం జై సురేందర్, సిహెచ్ లక్ష్మీ మునిపల్లి మండలం, పూలమ్మ,స్వప్న,రాధిక ఎడ్యుకేషనల్ ప్రెసిడెంట్, భానుప్రియ కమిటీ మెంబర్ సంగారెడ్డి జిల్లా, శాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు,

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com